తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం
18 మే 2026

పేజీలు : 8

## సర్కారు బడుల విజయాలపై విస్తృత ప్రచారం చేయాలి

### విప్ విజయ రమణారావు



### ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**విద్యా వారోత్సవాల్లో ప్రభుత్వ విప్, కలెక్టర్ శ్రీహర్ష**

- ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలి
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు
- ప్రతి హైస్కూల్ పరిధిలో టాపర్ విద్యార్థుల ప్లెక్సీలు ఏర్పాటు చేయాలి
- విద్యా వారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,మే 17(జనంసాక్షి) :**
ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఆదివారం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవ కార్యక్రమంలో లిప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసిలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకున్న 98 మందికి పైగా విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో రిన్నోవేషన్ పనులు, టాయిలెట్లు, అదనపు తరగతి గదులు, తాగునీటి సదుపాయాలు, చిన్నపాటి మరమ్మత్తులు వంటి అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి పూర్తి చేశారని అన్నారు. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రంగా సందర్శించిన తెనుగువాడ పాఠశాల అప్పట్లో శిథిలావస్థలో ఉండేదని, అనంతరం దానిని పూర్తిగా రిన్నోవేట్ చేసి కలెక్టర్ ఆధ్వర్యంలో అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం సంతోషకరమని అన్నారు. పెద్దపల్లి పట్టణ పరిధిలో పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన 98 మంది విద్యార్థులు ఉన్నారని, మిగిలిన ఐదు గ్రామీణ మండలాల్లో 138 మందికి పైగా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరందరికీ రాబోయే వారం రోజుల్లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మరింత గుర్తింపు లభించడంతో పాటు ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు చేసిన కృషి సమాజానికి తెలియజేసే అవకాశం ఉంటుందని అన్నారు. వచ్చే ఏడాది సన్మానించే విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని కలెక్టర్ సహా ఉన్నతాధికారులను ప్రభుత్వ విప్ సూచించారు. ప్రతి హైస్కూల్ పరిధిలో మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇంటర్ చదివే మిగతా 6లో



### ధాన్యం కొనుగోలు, లోడింగ్ ప్రక్రియను

## వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు
- లారీల లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలో జాప్యం ఉండకూడదు
- కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పలు రైస్ మిల్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,మే 17(జనంసాక్షి) :**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, లిఫ్టింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి కాలనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, గంగారం ఐకేపీ కేంద్రాన్ని, అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న వరి ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని మంగపేట గ్రామంలో ఉన్న అన్నదాత రైస్ మిల్లును సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిగతా 6లో



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ముస్తాబాద్ మే 17( జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో 1994 ,95 పూర్వ విద్యార్థులు దాదాపు 30 సంవత్సరాలు కల్వక వివిధ ప్రాంతాల్లో స్థిరపడి ఉద్యోగాలు చేస్తూ ఇప్పుడు పోతుగల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాల గుర్తు చేసుకుంటూ నెమరేసుకున్న పూర్వ విద్యార్థులు ఎండి నజీర్, జి గణేష్, రాజలింగం ఉరుగురాజు, రాజేష్, వెంకటలక్ష్మి ధనలక్ష్మి ,ఏ బాబు, శ్రీనివాస్ పూర్వ విద్యార్థులు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సన్మానించి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**వరుసగా నాలుగోసారి ఎన్నికైన టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూర్ శంకర్ ను సన్మానించిన మంత్రి**



**పెద్దపల్లి,మే 17(జనంసాక్షి) :**
నాలుగవసారి టీఎన్జీఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై విశేష ఉద్యోగాదరణ పొందిన బొంకూరి శంకర్ ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆత్మీయంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ స్థాయి నుండి ప్రజల దాకా సమర్థవంతంగా చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన ధ్యేయమని,ఆ బాధ్యతను ఎంతో నిబద్ధతతో నిర్వహిస్తున్న ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు. టీఎన్జీఓ సంఘాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న శ్రీ బొంకూరి శంకర్ వరుసగా నాలుగవసారి జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఆయన నాయకత్వానికి నిదర్శనమని కొనియాడారు. ఉద్యోగుల విశ్వాసాన్ని సంపాదించుకుని మరోసారి బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి చేరేలా ప్రతి ఉద్యోగి మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యమై ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాననిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నీ త్వరలోనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా వారోత్సవాలు



**సైదాపూర్ మే 17 జనం సాక్షి)** తెలంగాణలో 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలు చివరి రోజు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించారు.పాఠశాల విద్యతో పాటు ఇంటర్మీడియట్ విద్యలో సమూల మార్పులు, సంస్కరణలపై బోర్డు కీలక నిర్ణయాలు తీసుకుంది.ఈ విద్యా వారోత్సవాలు, ఇంటర్ బోర్డు తీసుకున్న తాజా నిర్ణయాల వివరాలు:విద్యా వారోత్సవాల ముఖ్యాంశాలు: ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మరియు విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు జరిగాయి. వీటిలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను పెద్దఎత్తున భాగస్వామ్యం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బిపిసి మొదటి సంవత్సరం టాపర్ ఆలేటి శ్రీనిజ,ఎంపిసి రెండవ సంవత్సరం గుంటి రిషిత లను కలెక్టర్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే శాలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ఆంజనేయ రావు కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ కుమార్,కృష్ణ ప్రసాద్,రాజశేఖర్,వినయ్, రాజేశం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆన్లైన్‌లో మెడిసిన్ అమ్మకాలను నిషేధించాలి



**రుద్రంగి మే 17 ( జనం సాక్షి)** ఆన్లైన్‌లో మెడిసిన్ అమ్మకాలను నిషేధించాలని తలపెట్టిన బందు పోస్టర్ ను రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం మెడికల్ షాప్ ఓనర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....ఈనెల 20న బుధవారం మెడికల్ షాపుల దేశవ్యాప్త బంద్ కు ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపుమేరకు రుద్రంగి మండల కేంద్రంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ షాప్ బంద్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వారి ప్రధానమైన డిమాండ్లలో ఆన్లైన్లో మెడిసిన్ అమ్మకాలను నిషేధించాలని, కార్పొరేట్ మెడికల్ షాపుల్లో అధిక డిస్కౌంట్లను ఆపాలని,సుపీరియర్ మెడిసిన్ విక్రయాలను నివారించాలని,ఈ మూడు ప్రధాన డిమాండ్లతో బంద్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ బందుకు ప్రజలు సహకరించాలని మండల అసోసియేషన్ తరపున విజ్ఞప్తి చేశారు.అలాగే బంద్ పోస్టర్ ను విడుదల చేశారు.అలాగే రుద్రంగి మండల ఎస్సై మోతిరాం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ అసోసియేషన్ సభ్యులు ఈర్ణం నవీన్,చిప్ప సుదర్శన్,మాడిశెట్టి ప్రభాకర్, లింబాద్రి, జలంధర్, అరుణ్, చింటూ, రాజు, అక్షయా, రాజు పాల్గొన్నారు.

## సిరికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభం

**సిరికొండ మే 17 (జనం సాక్షి ):**సిరికొండమండలం కేంద్రం లో 'గంజాయి వద్దు – గ్రౌండ్ చేరు ' అనే నినాదంతో నిర్వహిస్తున్న సిరికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ధర్పల్లి సీఐ బిక్షపతి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ ఎస్ఐ రామకృష్ణ ప్రత్యేక అతిథిగా పాల్గొని యువతకు ప్రేరణాత్మక సందేశం అందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.సీఐ బిక్షపతి మాట్లాడుతూ యువత తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. సమాజంలో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.మారుమూల గ్రామాల యువతకు మంచి వేదిక కల్పించాలనే ఉద్దేశంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు మరియు యువకులు పాల్గొన్నారు.



# రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**ముస్తాబాద్ మే 17 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తున్నందున రైతుల పక్షాన మండు వేసవిలో రైతులు కళ్లల , ఐకెపి, ముస్తాబాద్, పోతుగల్, సొసైటీ సంఘాల నుండి కొనుగోలు చేస్తున్నటువంటి, అధికారులు రైతుల శ్రమను దోచుకోకుండా రైతులు పండించిన పంటకు విలువ ఇయ్యండి వేల కట్టండి, కోతులు కోసి నెల అవుతున్న ఇంతవరకు కూడా 50% కూడా పూర్తి చేయలేదు, మండుటెండల్లో రైతులు కల్లాల వద్ద రాత్రి బవలు కొనుక్కు లేకుండా ఉంటున్నారు, ఒకపక్క రైస్ మిల్ నిర్వాకులు ఇబ్బందులకు కూర్చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి రైస్ మిల్ ఇచ్చినటువంటి టార్గెట్ పూర్తి చేసుకొని రైతులకు సహకరించాలని వ అన్నారు,ద్దే పడిగాపులు కాస్తున్నారన్నారు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటనలో భాగంగా వడ్లు కొనకుండా కళ్లల వద్ద ఫోటోలకు పోజులు ఇవ్వడం హాస్యాస్పదం వడ్ల కొనుగోలు ఎప్పుడూ పూర్తి చేస్తారు ముందు అది తేల్చాలని డిమాండ్చేశారు .ఇప్పటివరకు వర్షాలు ఎన్ని సార్లు పడ్డ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని ఒకవైపు 42.5 కంట పెట్టడం క్వింటాలుకు 5 కిలోల వడ్లు రైతులను దోపిడి చేయడం అన్నారు.రైతుల విషయం లో అప్పుడు బిఆర్ ఎస్ చేసిందే కాంగ్రెస్ చేస్తుందని ఎద్దేవ చేశారు. ఇగపోతే బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ పెట్రోల్ ధర 3 రూపాయలు పెంచిందని కేంద్ర ప్రభుత్వన్నీ నిందించడం సరికాదన్నారు. మీ ప్రభుత్వం అధికారం లో ఉన్న 10 సంవత్సరాల్లో కేంద్రం పెంచక పోయిన బిఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్ని సార్లు పెంచింది లెక్కలు తీయమంటారా అని ప్రశ్నించారు. ఒక వైపు ప్రపంచ దేశాల్లో సంక్షోభం వాటిల్లిందని పచ్చిమ ఆసియ లో యుద్ధం వలన ఎగుమతులు నిలిచిపోయాయని ఇటు ఇంధన ఎగుమతులు పెరిగితే డాలర్ రేటు పెరిగి మన రూపాయి విలువ తగ్గుతుందనిప్రధాని మోదీ ముందు చూపుతో ఇంధన వాడకలు తగ్గించి , విదేశీ వస్తువుల వాడకం తగ్గించి,స్వదేశీ వస్తువులు కొనుగోలు చేసి భారత్ కు ఆర్థిక సంక్షోభం రాకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కానీ ఈ బిఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇవేమీ పట్టిలేకుండా, ఈ దేశం లో ప్రజా సమస్యలు లేనట్టు ఎవరికి కొడుకు ఏం చేస్తున్నాడో అనే విషయాల పై దృష్టి పెట్టడం విడ్డూరం అన్నారు, వెంటనే ఐకెపి కేంద్రం లో నిలిచి ఉన్న ధాన్యాన్ని రెండు మూడు రోజుల్లో కొనుగోలు చెయ్యకపోతే భారతీయ జనతా పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి,ఉపాధ్యక్షులు తిరుపతి, మీసా స్వామి,శక్తి కేంద్రఇంచార్జిలుమహేష్,స్వామి,వేణుగోపాల్, దిటి సత్తయ్య, చిగురు వెంకన్న, ఉపసర్పంచ్ నక్కల రాజు, ఎల్లం, పున్నం అనిల్, భాను పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై

# జూన్ మొదటి వారంలో దేశవ్యాప్త ఆందోళనలు



**ఎడపల్లి, మే 17 ( జనంసాక్షి ) :** రైతాంగ సమస్యలపై జూన్ మొదటి వారంలో దేశవ్యాప్త ఆందోళన చేపట్టనున్నట్లు అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు గుమ్ముల గంగాధర్ స్పష్టం చేశారు. ఆదివారం ఎడపల్లిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) ప్రథమ మహాసభలు తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో మే 11,12,13, తేదీలలో విజయవంతంగా జరిగాయన్నారు. ఈ మేరకు నూతన జాతీయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు విమల్ త్రివేది (డిల్లీ),కెచ్చల రంగారెడ్డి(తెలంగాణ)లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. మూడు రోజులపాటు జరిగిన మహాసభలో నిభంధనావలి, కార్యకలాపాల నివేదిక మరియు ప్రస్తుత పరిస్థితులు, కర్తవ్యాలు అనే డాక్యుమెంట్ ను ఆమోదించుకొని భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకోవడం జరిగిందన్నారు. అనంతరం రైతాంగం రుణాలను రద్దు చేయాలని, వడ్డీ లేని రుణాలను రైతులకు ఇవ్వాలని, సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన కనీస మద్దతు ధరలను నిర్ణయించాలని, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని చేయాలని మహాసభ తీర్మానించింది. అదేవిధంగా వచ్చే ఖరీఫ్ కు సంబంధించి రైతులకు ముందస్తు చర్యలు చేపట్టి కల్తీ లేని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పనిముట్లు తదితరాలు ఉచితంగా గాని సబ్సిడీ ద్వారా గాని అందించాలని మహాసభ డిమాండ్ చేసిందన్నారు. ఈ మేరకు జూన్ మొదటి వారంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో రైతు ఆందోళనలు చేపట్టాలని సభ పిలుపునిచ్చిందని, ఈ పిలుపుని విజయవంతం చేయాలని రైతులు రైతు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని గుమ్మల గంగాధర్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాశ రవి, కొండ్ర భూమయ్య, టి. అనిల్, ఎన్.దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య భక్తుడిగా దర్శనం చేసుకున్న

### బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

**ఎడపల్లి, మే 17 ( జనంసాక్షి ) :** దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన ఎడపల్లి మండలం జాన్కంపేట్ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని శనివారం అమావాస్యను పురస్కరించుకొని బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి దర్శించుకున్నారు. అయితే భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో తాను సైతం సామాన్య భక్తుడిగా క్యూ లైన్ లో వెళ్లి దేవతామూర్తుల దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాన్కంపేట్ సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల విజయ్ కుమార్ గౌడ్, ఆలయ ఈవో గింజుపల్లి వేణు, సిబ్బంది రఘు తదితరులు ఉన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి కాగా అనంతరం ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. యూరియా కొరతను నివారించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పిచికారి విషయంలో డ్రోన్ లను వాడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సంబంధించి అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, ఎంపీడీవో శంకర్ నాయక్, తహసీల్దార్ దత్తాద్రి, డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరంటి లింగం, సీనియర్ నాయకులు బిల్ల రామ్మోహన్, ఆత్మ చైర్మన్ కృష్ణ, సహకార సంఘం చైర్మన్ లు పోల మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగుల రాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు బంజ కామప్ప, బొబ్బిలి శ్రీనివాస్,ఎల్లయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

# సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాతలు



**గోదావరిఖని, జనంసాక్షి:** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ˇలో భాగంగా నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ వీక్ (విద్యా వారోత్సవాలు) ఏడవ రోజున ముగింపు సమావేశం గోదావరిఖని ప్రభుత్వం డిగ్రీ కళాశా లలో ఏర్పాటు చేశారు. ఇందులో వివిధ కేటగిరీల లో విశిష్ట ప్రతిభావంతులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివరావు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులే జూనియర్ విద్యార్థులకు అనునిత్యం స్ఫూర్తివంతంగా ఉండాలని పిలుపు నిచ్చారు. డిగ్రీ పూర్తి చేసుకొని బయటికి వెళ్ళిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల హోదాలో కళాశాలను సందర్శిస్తూ జూనియర్ విద్యార్థులతో ఇంటరాక్ట్ అవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా కొందరు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఈ కళాశాలతో వారికున్న అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన పాటల పోటీల్లో జాతీయ ప్రతిభా పురస్కారం పొందిన ఎస్.నవీన్‌కుమార్ మంచి పాటలు పాడి సభికులను మంత్రముగ్ధుల్ని చేశాడు. కార్యక్రమానికి విచ్చేసిన (2025వ విద్యా సంవత్సరం శాతవాహన యూనివర్సిటీ ఎగ్జామ్స్‌లో బిఎ, బికామ్, బిఎస్సీ టాపర్స్, కల్చరల్ ఈవెంట్స్ ఎస్సే వెయిటింగ్, డాన్స్, పాటలలో విశేష ప్రతిభ కనబరుస్తున విద్యార్థులు, బెస్ట్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్, బెస్ట్ ఎన్‌సీ సీ క్యాడేట్, ప్రతిష్టాత్మకమైన ఉద్యోగం పొందిన విద్యార్థులు, గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో ప్రభావంతులైన విద్యార్థులు, వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ లో స్టేట్ రౌండ్‌కి ఎన్నికైన విద్యార్థులును) విద్యార్థులకు ప్రిన్సిపల్ తరుపున వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివరావు, అధ్యాపకుల బృందం మెమెంటో, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివరావు, డాక్టర్ రామక్రిష్ణ, డాక్టర్ బి.రవీందర్, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ సతీశ్, డాక్టర్ సమత, డాక్టర్ స్రవంతి, డాక్టర్ సుమలత, డాక్టర్ ఉషారాణి, అధ్యాపకులతో పాటు శ్రీలత,సతీష్, షకూర్, జలజ, అరవింద్ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల సొమ్ము ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పడమా

### బీఓసీ రాష్ట్ర నాయకులు ఆడెపు శంకర్



**గోదావరిఖని, జనంసాక్షి:** టీయూసీఐ అనుబంధ తెలంగాణ ప్రగతి శీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎన్టిపిసి, గోదావరిఖని, పెద్దంపేట, లేబర్ అడ్డాల వద్ద చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు ఆడెపు శంకర్ హాజరై మాట్లాడుతూ అరవై సంవత్సరాల పైపడిన భవన నిర్మాణ కార్మికులకు తొమ్మిది వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, సంక్షేమ పథకాల అమలుకై ఇచ్చిన ప్రైవేట్ ఏజెన్సీల నిలిపి వేయాలని, ప్రైవేట్ సంస్థలతో చేసుకున్న ఆరోగ్య పరీక్షల పథకాన్ని రద్దు చేయాలని, ఈఎస్ఐ ద్వారా ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని, సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, పెళ్ళికానుక, డెలివరీ క్లెయిమ్స్ 30 వేల రూపాయల నుండి లక్ష రూపాయలకు పెంచాలని, పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరించాలనీ, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలనీ, లేబర్ అడ్డాలలో షెల్టర్స్, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (హెచ్-74) మే 25న చలో హైదరాబాద్కు పిలుపునిస్తున్నదన్నారు. వీఎస్టి నుండి ఉదయం పదిన్నర గంటలకు ప్రదర్శన ప్రారంభించి లేబర్ కార్యాలయం వద్ద ధర్నా చేయ్యాలని రాష్ట్ర కార్యవర్గం పిలుపునిస్తున్నది. ఈ పిలుపును విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, కలవల రాజమల్లు, ఉడుత శ్రీనివాస్, కే.బాబు, కే.రాజేష్, ఎం.సతీష్, కే.నారాయణాద్రి, సతీష్, జి.లక్ష్మణ్, భీమన్న పెండ్యాల ఓదెలు, కే.లింగయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలు ఘన ముగింపు

### విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి: బండ రమణారెడ్డి



**కరీంనగర్ టౌన్, మే 17, ( జనం సాక్షి )**కరీంనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జరిగిన విద్యా వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 22వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణ రెడ్డి మాట్లాడుతూ, ఉన్నత లక్ష్యాలు పెట్టుకున్న విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. ఈ కళాశాలలో చదవడం అదృష్టమని, విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ హర్జోత్ కౌర్ వారాంత కార్యక్రమాల నివేదికను చదివి వినిపించారు. అకాడమిక్ ఎక్సలెన్స్ సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ నితిన్ పాఠక్ మాట్లాడుతూ లక్ష్యం ఉన్నతంగా ఉంటే జీవితం సార్థకమవుతుందని, చదువును ఎప్పటికీ విరమించకూడదని విద్యార్థులకు సూచించారు. మరో వైస్ ప్రిన్సిపల్ టి. రాజయ్య ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. తెలంగాణ ఉన్నత విద్యాశాఖ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి విద్యార్థుల్లో సేవాభావం పెంపొందాలని, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ వంటి కార్యక్రమాలు అందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. కళాశాల ఎన్సీసీ అధికారి మేజర్ రేళ్ల సంజీవ్ మాట్లాడుతూ కళాశాల ఎన్సీసీ విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ టి. శ్రీనివాస్, డాక్టర్ మల్లారెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు అర్జున్, పడాల తిరుపతి, రాజేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎర్రం గంగ నరసయ్య

**రుద్రంగి మే 17 (జనం సాక్షి)**రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సీనియర్ నాయకుడు ఎర్రం గంగ నరసయ్యను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ శనివారం నియమించారు. ఈ సందర్భంగా నూతన ంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పదవి తనకు ఇచ్చినందుకు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అలాగే రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు అలాగే తమపై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు కార్యకర్తలకు నాయకులను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఏ పదవి ఇచ్చినా అట్టి పదవికి న్యాయం చేస్తానని అన్నారు. పెద్దలు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలాన్ని సంక్షేమ,అభివృద్ధి తోపాటు కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు.



# కుమారుని యాదిలో అన్నదానం



**గోదావరిఖని, జనంసాక్షి:** తమ కుమారుడు దివంగత రామిళ్ల రవీంద్రకుమార్ 5వ వర్ధంతిని పురస్కరించుకుని గోదావరిఖని మార్కండేయకాలనీకి చెందిన రామిళ్ల రామలింగం-మంగళ దంపతులు ఆదివారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఫైవ్ ఇంక్లైన్ ఏరియాలోని అమ్మపరివార్ ఆశ్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి అన్నప్రసాద వితరణ చేపట్టి ఆశ్రమంలోని వారికి భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కరోనా కారణంగా కుమారుడిని కోల్పోయినప్పటికీ ఆయన జ్ఞాపకాలలో ప్రతి యేటా జయంతి, వర్ధంతి సందర్భాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలోని దాతలు కూడా రామిళ్ల కుటుంబాన్ని స్ఫూర్తిగా తీసుకుని నిరాశ్రయులు, అవసరమైన వారికి సహాయం చేసేందుకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామిళ్ల రామలింగం, మంగళ దంపతులతో పాటు కుటుంబ సభ్యులు రాజేంద్రకుమార్, శైలజ, వైష్ణవి, వణుష్ణ, విశ్వజిత్, రవీంద్రకుమార్, కృతిక్, మహేంద్రకుమార్, గురుపాదం, మిత్రులు అక్బర్, రాము, మేజిక్ రాజా, చంద్రపాల్, అమ్మపరివార్ ఆశ్రమ నిర్వాహకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తరలింపుపై సీపీఎం ఫైర్

### బీజేపీ హామీలు నీటి మూటలయ్యాయని గుడికందుల సత్యం విమర్శ



**కరీంనగర్ టౌన్, మే 17, ( జనం సాక్షి)**కరీంనగర్ నగరంలోని డంపింగ్ యార్డ్ సమస్యపై సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం తీవ్ర విమర్శలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో బీజేపీకి మేయర్ పదవి ఇస్తే నెల రోజుల్లో డంపింగ్ యార్డ్ తరలిస్తామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన ఆయన, ఎండాకాలంలో చెత్త దహనం వల్ల దట్టమైన పొగ, వర్షాకాలంలో దుర్వాసనతో అలుగునూర్, అల్కాపురి, కట్టరాంపూర్, కోతి రాంపూర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, లక్ష్మీనగర్, గణేష్ నగర్ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బయోమైనింగ్ పనుల కోసం గత ప్రభుత్వ కాలంలో రూ. 162 కోట్లతో యంత్రాలు కొనుగోలు చేసినప్పటికీ పనులు పూర్తి కాకుండానే కాంట్రాక్టర్ తప్పించుకున్నాడని, ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. నగర మేయర్ కోలగాని శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తరలించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సత్యశోధక్ పాఠశాల విద్యార్థులకు గిరిజన గురుకుల కళాశాలల్లో ప్రవేశాలు

**సిరికొండ మే 17 ( జనం సాక్షి ):**సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ నివాస విద్యా సంస్థల సంఘం (౮+ఒఔ=జుxూ) ఆధ్వర్యంలో నిర్వహించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జూజు) ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి గిరిజన గురుకుల కళాశాలలకు ఎంపిక కావడం ఆనందదాయకమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ముషీర్‌నగర్ గ్రామానికి చెందిన కె. రోహిత్, పి. నవ్య శ్రీ, డి. శ్రీజ, పి. సిద్దార్థ్ లు పదవ తరగతి పూర్తి చేసిన అనంతరం నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇందులో కె. రోహిత్ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఐఐటీ స్టడీ సెంటర్ కళాశాలకు, పి. నవ్య శ్రీ వరంగల్ జిల్లా పెద్దమ్మగడ్డ గిరిజన కళాశాలకు, డి. శ్రీజ వికారాబాద్ జిల్లా పరిగి గిరిజన కళాశాలకు, పి. సిద్దార్థ్ వరంగల్ జిల్లా యాకుబ్‌పురా గిరిజన కళాశాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గిరిజన గురుకుల కళాశాలలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే పట్టుదల, క్రమశిక్షణతో చదవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని అంకితభావంతో కృషి చేస్తే మరిన్ని విజయాలు సాధించగలరని సూచించారు.

# ఎఫ్ఆర్ఎస్‌లో 90శాతంపైన హాజరు ప్రభుత్వం విప్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేత




ఇల్లంతకుంట మే 17(జనం సాక్షి ) ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో విద్యా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండలం వెలిజీపూర్ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల చెందిన అయ్యన్నగారి హరికృష్ణ రెడ్డి ఆదివారం జిల్లా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలెక్టర్ గారిమా అగర్వాల్ చేతుల మీదుగా ఆదివారం కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమం లో ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ విభాగంలో హరికృష్ణ రెడ్డి ఒక్కరే 90 శాతంపైన హాజరు సాధించిన సందర్భంగా వారి నుండి హరికృష్ణ రెడ్డి ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. జిల్లా నుండి 45మంది 90శాతం హాజరు సాధించారు.

# వడ్డెర కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బత్తుల వెంకటేష్

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న వెంకటేష్



**చిగురుమామిడి మే17 (జనంసాక్షి):** హైదరాబాద్‌లో బీసీ వెల్ఫేర్ ఆఫీసులో వడ్డెర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా గుంజ రేణుక,వైస్ చైర్మన్ గా బత్తుల వెంకటేష్ లు బాధ్యతలు తీసుకున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బత్తుల వెంకటేష్ వడ్డెర కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా నియామకం కావటం పట్ల కాంగ్రెస్ నాయకులు,వడ్డెర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ,శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీసీ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నట్లు వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పల్లపు అశోక్,బొంత మురళి,రూపాని రాజు,దండుగుల అవినాష్,కుంచపు రమా తదితరులు ఉన్నారు.

# బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారును కలసిన ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్



**ఎడపల్లి, మే 17 ( జనంసాక్షి ) :** బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ నేతృత్వంలో కలిశారు. ఈ మేరకు ఆయనను కలిసి ఎడపల్లి గ్రామ అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగింది. గ్రామాభివృద్ధి కోసం సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట గ్రామ కార్యదర్శి నాగరాజు గౌడ్, నాయకులు మల్లెపూల శ్రీనివాస్, నాయిని లక్ష్మణ్ గౌడ్, శివ చైతన్య, కంజరి అభినవ్, బత్తుల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బండారుపల్లిలో రెండవ రోజు కొనసాగిన అఖండ శివనామ సప్తహ



**బోధన్, మే 17 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం బండారుపల్లి గ్రామంలో ఆదివారం అఖండ శివనామ సప్తహ రెండవ రోజు కొనసాగింది. ఈ శివనామ సప్తహలో గ్రామానికి చెందిన మహిళలు మంగళ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ గురువు శంకరప్ప ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించే ఈ సప్తహ శివనామంతో మారుమ్రోగనుంది. ఈ మేరకు నేడు గ్రామ సర్పంచ్ కాడి సాయిలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాడి సాయిలు దంపతులు, గణేష్ పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గురుతర బాధ్యత గురువులదే

## విద్యా విజయోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్ వెల్లడి



**నిజామాబాద్ అర్బన్ మే 17: జనం సాక్షి** ఇందూరు : చక్కటి విద్యా బుద్ధులు నేర్పించి భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గురుతర బాధ్యతను ఉపాధ్యాయులు సమర్ధవంతంగా నిర్వహించాలని నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజులో భాగంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ..భావి భారత పౌరులైన విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత గురువులదేనన్నారు. అందుకే సమాజంలో గురువులకు ఎంతో గౌరవం, గొప్ప స్థానం ఉందని గుర్తు చేశారు. 2047 వరకు భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలనే ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పాన్ని సాకారం చేసేవిధంగా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ఏ లక్ష్య సాధనకైనా చదువు ఎంతో తోడ్పాటును అందిస్తుందని చెప్పారు. విద్యారంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్న ఫలితంగా ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు నమోదు చేస్తున్నాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ బడుల విద్యార్థులు సాధించిన ఫలితాలే ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నారు. అయితే విద్యార్థులు కేవలం మార్కుల సాధనకే పరిమితం కాకుండా, నాణ్యమైన విద్యను ఆర్జించాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, కలలను సాకారం చేసుకునే దిశగా నిజాయితీతో ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశం చేశారు. భవిష్యత్తులో స్థిరపడేందుకు పదవ తరగతి తరువాత ఎంచుకునే మార్గం ఎంతో కీలకం అయినందున, ఇష్టమైన సబ్జెక్టులతో కూడిన కోర్సులలో చేరాలన్నారు. ఎంచుకున్న గమ్యాన్ని ఎలా చేరుకోవాలి అనే దానిపై స్పష్టత కలిగి ఉండాలని, ఆ దిశగా అంకిత భావంతో కృషి చేస్తే తప్పకుండా లక్ష్యాన్ని చేరుకోగల్గుతారని అన్నారు. స్మార్ట్ ఫోన్లకు అలవాటు పడకుండా పుస్తక పఠనంను అభిరుచిగా మల్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, డీఈవో అశోక్, బీ.సీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు నర్సయ్య, కృష్ణవేణి, జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్.పద్మశ్రీ, డీసీఈబీ సెక్రెటరీ సీతయ్య, జీఈసీఓ భాగ్యలక్ష్మి, ఎం.ఈ.ఓలు, హెచ్.ఎంలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజీవ్ మెమోరియల్ జ్యోతి యాత్ర కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మే 17: జనం సాక్షి** తమిళనాడు రాష్ట్రం చెన్నై నుండి బయలుదేరిన రాజీవ్ మెమోరియల్ జ్యోతి యాత్ర కు ఈ రోజు నిజామాబాద్ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, బొబ్బిలి రామకృష్ణ సాధారణంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను దేశం గర్వంగా స్మరించుకుంటోందనీ. 1944 ఆగస్టు 20న జన్మించిన రాజీవ్ గాంధీ 1984 నుండి 1989 వరకు భారత దేశ 6వ ప్రధానమంత్రిగా సేవలందించారన్నారు. ఆయన పాలనలో టెలికమ్యూనికేషన్, సాంకేతిక విజ్ఞానం, విద్యా రంగాల్లో కీలక సంస్కరణలు చేపట్టి ఆధునిక భారత నిర్మాణానికి బలమైన పునాది వేశారన్నారు. యువత సాధికారత, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారూ అని అన్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణానికి ఆయన కలిగిన దూరదృష్టి నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తోందనీ ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీత కార్మికుల



కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్,రాష్ట్ర మాజీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగడం సుమన్,డిసిసి ఉపాధ్యక్షులు కౌడపు శరత్,ఖివిషి డైరెక్టర్ రఘు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా బోధన్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**బోధన్, మే 17 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని హెడ్ పోస్టు ఆఫీస్ వద్ద ఆదివారం కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలకు నిరసనగా సీపీఐ(ఎం–ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్ ) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వాల తప్పిదాల వల్లే దేశ ప్రజల పైన పెంచిన పెట్రోల్ డీజిల్ ధరల భారం పడుతుందని తీవ్రంగా విమర్శించారు. మే 10న హైదరాబాదు లో జరిగిన సభలో మోదీ పొదుపు సూత్రాల గురించి చెప్ప కన్న ముందు యుద్ధం జరుగుతున్న సమయంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచకుండా ఈ దేశంలోనే సామాన్యుడిని మోదీ రక్షించారని బిజెపి నేతలు గొప్పలు చెప్పుకున్నారే తప్ప చమరు వాడకం తగ్గించమని అనలేదని పైగా దేశంలో తగినన్ని చమరు నిలువలు ఉన్నాయని సరఫరా సమస్యలను సులువుగా అధిగమిస్తామని దుష్ప్రచారలను నమ్మవద్దని కూడా చెప్పారని, ఈ ఇంధన పొదుపును దేశం ముందే ఆరంభించి ఉంటే దిగుమతులకు సంబంధించిన కష్టనష్టాలతో పాటు అధిక ధరలకు కొనాల్సిన బాధ కూడా తప్పేదన్నారు. అలా చేయకుండా ఆ సమయంలో ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ,ఆయన మంత్రులు,బిజెపి అగ్రనేతలు వరుస పర్యటనలతో భారీ ర్యాలీలు,సభలతో ప్రచారాన్ని హోరెత్తించారని, బెంగాల్లో అయితే ఏకంగా యుద్ధమే చేసారు. ఆ ప్రచారంలో ఎక్కడ కూడా అమెరికా ఇరాన్ యుద్ధం ప్రభావం దేశం మీద ఉందన్న సంకేతాలే లేవు నెహ్రూ కాలం నుండి కాంగ్రెస్ ఏలుబడిలో దేశం సర్వ విధాల దిగజారితే తాము అన్ని రంగాలలో దేశాన్ని ఉద్ధరించామని డబుల్ ఇంజన్ సర్కార్లు ఉన్న రాష్ట్రాలు అద్భుతాలు చేస్తున్నాయని వికసిత భారతం ప్రపంచ స్థాయిలో ఆర్థికంగా వెలిగిపోతుందనే ప్రచారాన్ని సాగించి నేడేమో ధరల్ని పెంచి ప్రజల పైన సామాన్యుల పైన భారాన్ని మోపుతోందని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పటికైనా పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని లేనట్లయితే దేశ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం–ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎస్ ) జిల్లా నాయకుడు సిహెచ్ రమేష్, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి, జిల్లా నాయకురాలు బీపాషా బేగం, టి యు సి ఐ నాయకులు రెహానా బేగం, సునీత, ఎస్.కే. కాజా, బి. శంకర్, బి.సాయిలు, కే.పోశెట్టి, సలీం,గౌస్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈర్ల సమ్మయ్యను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

- ఎఫ్ఆర్ఎస్ లో జిల్లా టాపర్ గా నిలిచినందుకు దక్కిన అరుదైన గౌరవం
- ప్రశంసాపత్రం, జ్ఞాపిక, శాలువాతో ఈర్ల సమ్మయ్యకు ఘన సన్మానం



**సుల్తానాబాద్,మే 17(జనంసాక్షి) :** ఆన్ లైన్ ముఖ గుర్తింపు వ్యవస్థ ఎఫ్ఆర్ఎస్ ఫెషియల్ రికాగ్నిషన్ సిస్టం లో జిల్లా టాపర్ గా నిలిచినందుకు గాను పెద్దపల్లి జిల్లా, శ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఈర్ల సమ్మయ్యను ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, తెలంగాణ రాష్ట్ర విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణారావులు ఘనంగా సన్మానించారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ఈర్ల సమ్మయ్య ఎఫ్ఆర్ఎస్ లో, పాఠశాల హాజరు శాతంలో పెద్దపల్లి జిల్లా స్థాయిలో టాపర్ గా నిలవడంతో ఆయనను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈర్ల సమ్మయ్య గత రెండేళ్లుగా ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా అంకితభావంతో పనిచేస్తూ, పాఠశాలలో అనేకమైన విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ప్రతిరోజు సకాలంలో పాఠశాలకు హాజరవుతూ పాఠశాల అభివృద్ధి, పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. పనిచేస్తున్న పాఠశాలకు దగ్గరలోనే నివాసం ఉంటూ, ప్రతిరోజు పాఠశాలలో అదనంగా రెండు గంటలు పని చేస్తూ పిల్లల్ని ఉన్నతులుగా, ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నారు. తాను ఊషన్నపల్లి పాఠశాలకు వచ్చిన తర్వాత పాఠశాలలో బోర్ వేయించారు. దాతల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్, ఫ్రిడ్జ్ ఏర్పాటు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో రూ. 30.25 లక్షలతో రెండు అదనపు తరగతి గదులతో పాటు,ఒక వంట గదిని నిర్మించి పాఠశాలను అద్భుతంగా తయారు చేశారు. పాఠశాల పిల్లలకు నిర్దేశించిన విద్యా ప్రమాణాల్లోనూ, ఎఫ్ఎల్ఎన్ లోనూ జిల్లాస్థాయిలో అద్భుత ఫలితాలు సాధించి, రెండుసార్లు (2024-25, 2025-26) 'జిల్లా ఛాంపియన్ స్కూల్ అవార్డు' అందుకున్నారు. పాఠశాలకు చెందిన ఇద్దరు పిల్లలు రాష్ట్రస్థాయి నీతి పద్యాల పోటీల్లో విజయం సాధించారు. ఆదర్శ, గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలో 13 మంది పిల్లలు అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించడం గొప్ప విషయంగా చెబుతున్నారు. పాఠశాలతో పాటు పిల్లల అభివృద్దే ధ్యేయంగా అహర్నిశలు కష్టపడి, అంకితభావంతో పనిచేస్తున్న ఈర్ల సమ్మయ్యను గ్రామస్తులు,మండల,జిల్లాలోని ప్రజలతోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, మిత్రులు,శ్రేయోభిలాషులు అభినందిస్తున్నారు. విద్యా రంగంలో ఈర్ల సమ్మయ్య చేస్తున్న అద్భుతమైన సేవలను కొనియాడుతున్నారు.ఒకే వేదికపై జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే,డీఈవో ఇతర అధికారుల చేతుల మీదుగా సన్మానం పొందడం చాలా సంతోషంగా ఉందని ఈర్ల సమ్మయ్య తెలిపారు.

# సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

**అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులకు పదవులా**
**ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి**
**విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు**



**సుల్తానాబాద్,మే 17(జనంసాక్షి) :** అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారికి పదవులు ఇవ్వద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని, సింగిల్ విండో, ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని మాజీ ఎంపీటీసీ సభ్యులు విద్యార్థి జేఏసీ నేత సూర శ్యామ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు తిప్పారపు దయాకర్, అనుమాల బాపూరావు అన్నారు.ఆదివారం సుల్తానాబాద్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గతంలో సుల్తానాబాద్ ప్రాథమిక పరపతి సహకార సంఘంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాల పేరుతో, జరిగిన అక్రమాలపై నేటి ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయ రమణారావు అక్రమాలపై విచారణ జరిపి పీడీ యాక్ట్ పెట్టాలని డిమాండ్ చేశారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యూరియా దొరకక చెప్పులు క్యూలైన్లో పెట్టే పరిస్థితి దాపురించిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చక ప్రజా వ్యతిరేక పాలన చేస్తుందని విమర్శించారు.అంబేద్కర్ విగ్రహం నుండి జరిగిన రోడ్డు పనులలో, సెంట్రల్ లైటింగ్ పనులలో నాణ్యత లోపంతో కూడిన పనులు జరిగాయని ఆరోపించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల షట్టర్లు, ఆసుపత్రి మూలమలుపు వద్ద ఉన్న షెటర్లను తీసివేసి రోడ్డు వెడల్పు చేస్తానని ఎందుకు చేయలేదని, దానిలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఏ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లోనే అమలు చేస్తున్నాయని స్పష్టం చేశారు. యువత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుల్తానాబాద్ సహకార సంఘంలో జరిగిన అభివృద్ధి పనులు అన్ని కమిషన్ల కోసమేనని ఆరోపించారు. రానున్న రోజులలో మరిన్ని అవినీతి అక్రమాలను బయట పెట్టుతామని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని వారి డిమాండ్ చేశారు. కల్యాణ లక్ష్మి తు లం బంగారాన్ని ఇంతవరకు అమలు చేయలేదని, మహిళలకు 2500లు ఊసే లేదన్నారు.విలేకర్ల సమావేశంలో,సూర శ్యామ్, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, తిప్పారపు దయాకర్, అనుమాల బాపురావు, కన వేన సతీష్,సంతోష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్,ఎండి అక్బర్తోపాటు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దుద్దెనపల్లిలో ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**17(జనంసాక్షి) :** సైదాపూర్:సైదాపూర్ మండలం దుద్దెనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986-1987వ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న వివిధ గ్రామాలకు చెందిన చిన్ననాటి మిత్రులు దాదాపు 50మంది సోషల్ మీడియా వేదికగా కలుసుకొని సమావేశం అయ్యారు.39సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా ఆడుతూ పాడుతూ సంతోషంగా గడిపారు.బిజీ బిజీ జీవితంలోను ఒక పిలుపుతో అందరూ ఒకే చోట కలవడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిచుకొని వారికి శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ కలిసి ఒకే చోట సాహపక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాదు ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం అందజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గురువులతోపాటు పూర్వ విద్యార్థులు సోమరపు రాజయ్య,కొండల్ రెడ్డి,ఠాకూర్ మహిపాల్ సింగ్,ఆడెపు రాజు ,రాజారెడ్డి,నారాయణ,విజేందర్ సింగ్,ధర్మరాజు,రవీందర్,సత్తయ్య, మహేశ్వరరావు, నారాయణరెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్అ ,రాజయ్య, మంజుల,రమ,ఎండి అబేదాబేగం,భూలక్ష్మి,కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విజ్జన్న ఇందిరమ్మ ఇండ్లకు 500 తీసుకోమంటే 1200 తీసుకుంటున్నారు. ఉస్తేమ్ గణేష్ ఆరోపణ



**సుల్తానాబాద్,మే 17జనంసాక్షి) :** పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఇందిరమ్మ ఇండ్లకు మట్టిని చెరువులో నుండి 500 కు పొయ్యమంటే, పూసాల(ఆరేపల్లి) కుంట నుండి మట్టి తీస్తూ లబ్ధిదారులకు వెయ్యి నుండి 1200 వరకు అమ్ముకొని, సొమ్ము చేసుకుంటున్నారని, కాంగ్రెస్ నాయకులు గణేష్ ఆరోపించారు. శనివారం కుంట నుండి అక్రమ మట్టి రవాణా చేస్తుండగా అడ్డుకోవడంతో జెసిబి ట్రాక్టర్లు తీసుకొని వెళ్ళిపోయారని తెలిపారు.-ఎక్కువ డబ్బులకు మట్టిని లబ్ధిదారులకు అమ్ముతున్నారు. బాధితుడు.వీరమ్మ ఇంటి నిర్మాణానికి 500 లకు గాను, 1000 నుండి 1200 తీసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు తక్కువ ధరకు మట్టిని ఇవ్వాలని కోరారు.

# బట్టు సౌజన్యకు రాష్ట్రస్థాయి విద్యా విజయోత్సవాలలో రాష్ట్ర సలహాదారు కేశవరావు,చే25 వేల నగదు బహుకరణ



**సుల్తానాబాద్,మే 17(జనంసాక్షి) :** ఎం సి హెచ్ ఆర్ డి జూబ్లీహిల్స్, హైదరాబాద్ నందు, ఆదివారం ఘనంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి విద్యా విజయోత్సవాల్లో భాగంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో స్టేట్ మార్కు సాధించినటువంటి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థిని బట్టు సౌజన్యకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, కాలేజ్ టెక్నికల్ ఎడ్యుకేషనల్ కమిషనర్, దేవసేన చేతుల మీదుగా 25 వేల నగదు బహుమతిని అందజేశారు.తాజాగా వెలువడిన ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ పరీక్షల్లో 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి సౌజన్య రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ విద్యార్థినిని రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహక బహుమతి అందజేసి సత్కరించింది. ఎస్.కవిత సిఆర్టి ఇంగ్లీష్ 100 శాతం ఎఫ్ ఆర్ ఎస్ హాజరు నమోదు చేసినందుకుగాను ప్రశంసా పత్రాన్ని అందజేశారు.సౌమ్య స్టేట్ ర్యాంకు తీసుకురావడంతో కేజీబీవీకి గర్వకారణమని, ఉపాధ్యాయుల సమిష్టి కృషి వలన ఇది సాధ్యమైనదని,సౌమ్య ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ చదువుల్లో రాణించాలని, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎం. స్వప్న సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఆదర్శం ఆ యువకుడు.మానవ సేవయే మాధవసేవ

**21 వ సారి అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సుల్తానాబాద్ యువకుడు**



**సుల్తానాబాద్,మే 17(జనంసాక్షి) :** సుల్తానాబాద్ గాంధీ నగర్ కు,చెందిన సామాజిక సేవకులు ఆషాడపు క్రాంతి అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్నారు .ఆదివా రంకరీంనగర్ పట్టణంలోని ఆర్కిడ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూన్న, ఓ మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం "ఏ" పాజిటివ్ రక్తం,ఎక్కించాలని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ గాలిపెల్లి కుమార్ ను సంప్రదించగా, సామాజిక సేవకులు, శాశ్వత రక్తదాత ఆశాడాపు క్రాంతి,కి సమాచారం అందించారు. క్రాంతి, వెంటనే స్పందించి కరీంనగర్ కు వచ్చి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి 21వ ,సారి రక్తం ఇవ్వడం జరిగింది.క్రాంతి ఏ ప్రదేశంలో అయిన రక్తం, ప్లేట్లెట్స్, ప్లాస్మా అవసరం అని సమాచారం తెలిపితే తన సంత ఖర్చులతో కరీంనగర్, హైదరాబాద్, పెద్దపల్లి వంటి ప్రదేశాలలకి వెళ్లి రక్తదానం,చేసి తన దాతృత్వాన్ని చాటుకుంటాడన్నారు.అత్యవసర సమయంలో మానవత్వంతో 21వ సారి రక్తదానంచేసి ప్రాణధాతగా నిలిచిన క్రాంతిని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులు,స్నేహితులు,అభినందిస్తున్నారు.

# రుద్రంగి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**రుద్రంగి మే 17 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997- 98 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వారు చదువుతున్న కాలంలో ఉపాధ్యాయులు గా ఉన్న రిటైర్డ్ హెడ్మాస్టర్ మరి పెల్లి అంతయ్య,గడప రఘుపతిరావు, హెచ్. రఘు,లక్ష్మి టీచర్ ల తోపాటు ఆనాటి పూర్వ విద్యార్థులు గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు బోధించిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. వారు చదువుకున్న పాఠశాలలో తోటి విద్యార్థులతో కలవడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులతో పాటు తోటి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**- చేనేత సంఘాల ఋణ మాఫీలకు కృషి - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**- ఘనంగా పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనం**

**పెద్దపల్లి,మే 17(జనంసాక్షి) :** పూర్వం గ్రామాల్లో తెల్లవారుజామునే లేచి మగ్గాలు నేస్తూ సమాజానికి వస్త్రాలు అందించిన ఘన చరిత్ర పద్మశాలీలదని, కులవృత్తినే నమ్ముకున్న ఏ కుటుంబం కూడా ఎన్నడూ దివాలా తీయలేదని ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కొనియాడారు.కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్ లో ఆదివారం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అటు రైతన్నకు,ఇటు నేతన్నకు సమానంగా అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.పద్మశాలీల కులవృత్తిని బతికించుకోవాలనే సంకల్పంతో ఇప్పటికే ప్రభుత్వం ద్వారా సుమారు రూ.30 కోట్ల వ్యక్తిగత రుణాలను మాఫీ చేసినట్లు ఆయన వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర హైండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దూడం వెంకటరమణ, పద్మశాలి సహకార కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పద్మశాలీల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల దృష్టికి తీసుకెళ్లి వంద శాతం న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే సుల్తానాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో పద్మశాలి కమ్యూనిటీ భవనాలను నిర్మించామని గుర్తుచేశారు.





స్థానిక సంఘం నాయకులు కోరిన విధంగా రాబోయే రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రతి ఏటా రూ.20 లక్షల నుండి రూ.25 లక్షల చొప్పున నిధులు కేటాయించి, నియోజకవర్గంలో ఎక్కడెక్కడైతే కమ్యూనిటీ హాళ్లు, పెండింగ్‌లో ఉన్న కాంపౌండ్ వాల్ పూర్తి చేస్తామని వేదిక ద్వారా హామీ ఇచ్చారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూమి కొరత తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో స్థలాలు దొరక్కపోవడం వల్లే కోర్టు భవనం,మోడల్ స్కూల్,కస్తూర్బా విద్యాలయం,రూ.5 కోట్ల మహిళా సమాఖ్య భవనాలను రాఘవాపూర్,పెద్దాపూర్ వంటి శివారు ప్రాంతాలకు తరలించాల్సి వచ్చిందన్నారు. పెద్దపల్లి పట్టణంలో పద్మశాలి భవన నిర్మాణానికి స్థలం కేటాయించే విషయమై సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ వేముల రామమూర్తితో కలిసి సమన్వయం చేసుకుంటూ,ఎక్కడ ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నా దాన్ని పరిశీలించి ఖచ్చితంగా ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు వల్లకట్ల రాజ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల బాలరాజు,జిల్లా అధ్యక్షులు వేముల రాంమ్మూర్తి,జిల్లా ప్రధాన కార్యదర్శి అయిల రమేష్, ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్,ఓదెల దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య,జూలపల్లి మాజీ జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్,మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్,జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు యాదగిరి,నాయకులు కొలిపాక సత్తయ్య,స్వతంత్ర కుమార్,పలు మండలాల అధ్యక్షులు,మహిళలు,పద్మశాలి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సర్కారు బడుల విజయాలపై
# విస్తృత ప్రచారం చేయాలి
## విప్ విజయ రమణారావు

దశలో కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు గురయ్యే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గత ఏడాదితో పోల్చితే ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో పెద్దపల్లి జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.పదవ తరగతిలో మంచి ఫలితాలు వచ్చాయని అక్కడితో సంతృప్తి చెందకుండా, ఇంటర్మీడియట్‌లో తమ ఆసక్తికి అనుగుణమైన కోర్సుల్లో చేరి మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ విద్యార్థులు ఇతరులకు స్ఫూర్తిగా నిలిచేలా ఎదగాలని ఆకాంక్షించారు.పెద్దపల్లి జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన గణనీయంగా మెరుగుపడిందని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష 10వ తరగతి, ఇంటర్ పరీక్షలో అధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానిస్తూ, వారికి రూ.10 వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు, లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ప్రతిరోజూ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. రైస్ మిల్లుల్లో అన్‌లోడింగ్ త్వరితగతిన పూర్తిచేయాలని, లారీల షెడ్లు పెండింగ్‌లో ఉండకుండా క్రమం తప్పకుండా క్లియర్ చేయాలని మిల్లర్లకు ఆదేశించారు.రైతులకు కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు.అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు,రవాణా ప్రక్రియలను సజావుగా నిర్వహించాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,పౌర సరఫరాల శాఖ సిబ్బంది రవీందర్,రాజి రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీపీ తల్లి దశదినంలో పాల్గొన్న బాజిరెడ్డి గోవర్ధన్, వీజీ గౌడ్, ఆయేషా ఫాతిమా

**బోధన్, మే 17 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం ఎరాజ్ పల్లిలో ఆదివారం మాజీ ఎంపీపీ గిర్దవర్ గంగారెడ్డి తల్లి ఆదివారం నిర్వహించిన దశదిన వేడుకలలో ప్రముఖులు హాజరయ్యారు. ఈ మేరకు మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా హాజరై గంగారెడ్డి తల్లి పి సాయమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అలాగే ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సైతం ఈ వేడుకలో హాజరయ్యారు. వారితో పాటు టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, గణపత్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్, కౌన్సిలర్లు ఆదినారాయణ, గుమ్మల అశోక్ రెడ్డి, ముబిన్, హాజర్, కల్దుర్కి సహకార సంఘం చైర్మన్ గింజుపల్లి శరత్ పాటు గ్రామ సర్పంచ్ దేవిదాస్, మాజీ ఎంపీటీసీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పాత వారికే మండల పార్టీ అధ్యక్షుల నియామకం బోధన్ పట్టణ అధ్యక్షునిగా అంకు దాము

**బోధన్, మే 17 ( జనంసాక్షి ) :** బోధన్ నియోజకవర్గంలోని అధికార కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులకు మరోసారి అవకాశం కల్పించింది. అయితే బోధన్ పట్టణ అధ్యక్షులుగా 26 వ వార్డు కౌన్సిలర్ అంకు దాముకు అవకాశం కల్పించగా బోధన్ మండల పార్టీ అధ్యక్షులుగా నాగేశ్వర్ రావ్, సాలూర మండల అధ్యక్షులుగా మందర్న రవి, ఎడపల్లి మండల అధ్యక్షులుగా పులి శ్రీనివాస్ రావ్, నవీపేట్ మండల పార్టీ అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్, రెంజల్ మండల పార్టీ అధ్యక్షులుగా మోబిన్ ఖాన్ లను నియమిస్తూ డిసిసి అధ్యక్షులు కాటేపల్లి నగేష్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.



కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన పలు శుభకార్యాలలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్ గారు పాల్గొన్నారు

స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా మమేకమవుతూ ప్రజల ఆనందాల్లో భాగస్వామ్యం అయ్యారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ పర్వేజ్, జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మహమ్మద్ ఇలియాస్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం కాంగ్రెస్ నాయకుడు రవి పాటిల్ కుటుంబంలో నిర్వహించిన కుమార్తె, కుమారుని పుట్టుపంచల కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, డిసిసి మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, పీసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్,మండల అధ్యక్షులు అంకం కృష్ణారావు, నరేందర్ రెడ్డి,

రాజా గౌడ్ , నౌసిలాల్ , భీమ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, కారంగుల అశోక్ రెడ్డి, పండ్ల రాజు, యాదవ రెడ్డి, షేరు, ఇప్ప శ్రీనివాస్,అంజద్, మాజీద్, కళ్లెం సత్యం, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## భిక్కనూరు క్రీడాకారుడు భరత్ రాజ్ కు ఘన సత్కారం

**భిక్కనూరు మే 17 (జనం సాక్షి మండల ప్రతినిధి)**

భిక్కనూరు పట్టణ కేంద్రానికి చెందిన క్రీడాకారుడు దేవుని భరత్ రాజ్ కు అరుదైన గౌరవం దక్కింది,జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్,కళాశాల యాజమాన్యం భరత్ రాజ్ క్రీడల్లో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ప్రతిభను గుర్తించి ఘనంగా సత్కరించి అభినందించారు,ఈ క్రమంలో కళాశాల పి.డి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్, యాజమాన్యం తదితరులు పాల్గొని భరత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

